అబద్ధాలకు కేరాఫ్ కాంగ్రెస్

మంథని : మాట్లాడున్న జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్

- ఆ పార్టీ బీసీల గురించి మాట్లాడడం విడ్డూరం
- రాహుల్ మహనీయులను అవమానించారు
- పెద్దపల్లి జడ్పీ చైర్మన్, బీఆర్ఎస్ అభ్యర్థి పుట్ట మధూకర్

మంథని, అక్టోబర్ 20: కాంగ్రెస్ అబద్ధాలకు కేరాఫ్ అని బీఆర్ఎస్ మంథని ఎమ్మెల్యే అభ్యర్థి, పెద్దపల్లి జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్ విరుచుకుపడ్డారు. గురువారం మంథని పర్యటనకు వచ్చిన రాహుల్‌గాంధీ మహనీయులను అవమానించారని మండిపడ్డారు. ఆయన మాట్లాడిన మాటలు అర్థంకాక ప్రజలు ఆయోమయానికి గురయ్యారని చెప్పారు. శుక్రవారం ఆయన మంథని రాజగృహలో విలేకరులతో మాట్లాడారు. కాంగ్రెస్ నుంచి మంథని నియోజకవర్గ ఎమ్మెల్యేగా, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ సీఎంగా, ప్రధాన మంత్రిగా పని చేసిన పీవీ నరసింహారావు పేరును కూడా రాహుల్ గాంధీ కనీసం ప్రస్తావించక పోవడం బాధకరమన్నారు. ఆయన సభలకు జనాల నుంచి స్పందన కరువైందన్నారు. దేశంలో, రాష్ట్రంలో అనేక సంవత్సరాలు అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ అప్పుడు బీసీల గురించి పట్టించుకోలేదు.. ఇప్పుడు బీసీ కుల గణన చేస్తామని చెప్పడం దయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉన్నదని ఎద్దేవా చేశారు. ఆపార్టీలో హన్మంతరావు, పీశ్రీనివాస్‌లను ఎదగకుండా అడ్డుకున్నారని.. పొన్నాల లక్ష్మయ్యకు కనీసం అపాయింట్‌మెంట్ కూడా ఇవ్వలేదన్నారు. తెలంగాణ బహుజనుల రాష్ట్రమని సీఎం కేసీఆర్ ఎప్పుడో ప్రకటించారన్నారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ ఎక్కటి అనంతరెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ ఆరెపల్లి కుమార్, పీఏసీఎస్ చైర్మన్ కొత్త శ్రీనివాస్, బీఆర్ఎస్ నాయకులు ఎగోలపు శంకర్‌గౌడ్, తగరం శంకర్‌లాల్, ఆరెపల్లి కుమార్, సెగ్గెం రాజేశ్, జంజర్ల శేఖర్ పాల్గొన్నారు.

గ్రామాల్లో బీఆర్ఎస్ శ్రేణుల విస్తృత ప్రచారం

కమాన్‌పూర్ : ప్రచారం చేస్తున్న నాయకులు

మంథని రూరల్ : ప్రచారం చేస్తున్న నాయకులు

మంథని రూరల్, అక్టోబర్ 20: గులాబీ దళపతి ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశ పెట్టిన మేనిఫేస్టో ప్రతి గుండెను తాకుతుందని, ప్రతి ఇంటికి సంక్షేమం అందే దిశగా రూపకలప్పన చేశారని జడ్పీటీసీ తగరం సుమలత శంకర్‌లాల్, మండల పార్టీ అధ్యక్షుడు ఏగోళపు శంకర్ గౌడ్, ఆర్‌బీఎస్ అధ్యక్షుడు ఆకుల కిరణ్, పీఏసీఎస్ చైర్మన్ కొత్త శ్రీనివాస్‌లు అన్నారు. శుక్రవారం మండలంలోని అక్కెపల్లి, సూరయ్యపల్లి, ధర్మారం గ్రామాల్లో ఇంటింటికి తిరుగుతూ కారు గుర్తుకు ఓటు వేయాలని ప్రజలను కోరారు. ఈసందర్భంగా సీఎం కేసీఆర్ ప్రవేశ పెట్టిన మేనిఫెస్టో ప్రజలకు వివరించారు. రానున్న రోజుల్లో మంథని మరింత అభివృద్ధి జరుగాలంటే మంథని నియోజక వర్గ అభ్యర్థి పుట్ట మధూకర్‌కు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు భీముని పుష్పలత వెంటకస్వామి, రొడ్డ మమత శ్రీనివాస్, రాజయ్య, బుద్ధార్థి రవి, ఎంపీటీసీ పెగడ శ్రీనివాస్, చెరుకుతోట ఓదెలు, తొంబూరపు సుజాత తిరుపతి, నాయకులు మదాడి రాజిరెడ్డి, ఆకుల రాజబాపు, రాజు గౌడ్, జంజర్ల రాజు, ఆకుల సందీప్, నరేశ్, కుమార్, బాపులతో పాటు పలువురు ఉన్నారు.

మేనిఫెస్టో ప్రతులకు పూజలు

రామగిరి, అక్టోబర్ 20: మండలంలోని లద్నాపూర్ గ్రామ శాఖ అధ్యక్షుడు తుమ్మల అశోక్ ఆధ్వర్యంలో రంగనాయక స్వామి దేవాలయంలో దుర్గామాత వద్ద బీఆర్ఎస్ మ్యానిఫెస్టో ప్రతులకు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఇంటింటికీ బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను అందించి ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు శెంకేసి రవీందర్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పూదరి సత్యనారాయణ, రైతుబంధు అధ్యక్షుడు మ్యాద రవేన కుమార్, సర్పంచ్ బడికెల విజయ శ్రీనివాస్, ఎంపీటీసీ మేడగోని ఉమ రాజ య్య, ఉప సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు దామెర శ్రీనివాస్, బర్ల కుమార్, చిప్ప స్వప్న, రొడ్డ శ్రీనివాస్, వేల్పుల కుమార్, సంజీవ్, రాజావీర్, పులి బాపు, దుర్గయ్య, సునీల్, మేడగోని శ్యామల, లక్ష్మి, రజిత, కనకలక్ష్మి, సునీత ఉన్నారు.

కమాన్‌పూర్‌లో..

కమాన్‌పూర్, అక్టోబర్ 20: మండల కేంద్రంలో శ్రీ ఆదివరాహ స్వామి ఆలయంలో బీఆర్ఎస్ నాయకులు ఎన్నికల మేనిఫెస్టోతో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఇంటింటా అవగాహన కల్పించారు. నాలుగేండ్లలో పుట్ట మధు అనేక సేవా కార్యక్రమాలతో ప్రభుత్వ ఫలాలను అందించారని గుర్తు చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కిషన్ రెడ్డి, ఎంపీపీ రాచకొండ లక్ష్మీ, వైస్ ఎంపీపీ ఉప్పరి శ్రీనివాస్, సర్పంచ్ నీలం సరిత, ఆలయ చైర్‌పర్సన్ ఇనగంటి ప్రేమలత, ఎంపీటీసీ కోలేటి చంద్రశేఖర్, ఏఎంసీ వైస్ చైర్మన్ గుర్రం లక్ష్మీమల్లు, సర్పంచ్‌లు బొల్లపల్లి శంకర్ గౌడ్, తాటికొండ శంకర్, కొండ వెంకటేష్, మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు గడప కృష్ణ మూర్తి, మహిళా అధ్యక్షురాలు పొన్నం రాజేశ్వరి, యూత్ మండల అధ్యక్షుడు బొమ్మగాని అనిల్‌గౌడ్, నడిగొట్టు సంపత్, ఉపసర్పంచ్‌లు బొజ్జ రాజసాగర్, సాయికుమార్, సతీశ్, చంద్రమౌళి, నీల రాజయ్య, వినోద్, కుందారపు సత్యం, దండె కిషన్, రాజయ్య, సునీల్, ఇనగంటి రామారావు, రాచకొండ రవి, నీలం శ్రీనివాస్, కొంరయ్య, మేకల సంపత్, కొట్టె భూమయ్య, సంతోష్ రెడ్డి, పెండ్లి నారాయణ, కొలిపాక లక్ష్మీ, సంపత్, అంజి, విజయ్, గట్టయ్య, లక్ష్మణ్, శంకర్ తదితరులున్నారు.

అసెంబ్లీ ఎన్నికల ప్రచారానికి పుట్ట మధు శ్రీకారం

మంథని/మంథని రూరల్, అక్టోబర్ 20: మండలంలోని కన్నాల వేంకటేశ్వర స్వామి దేవాలయంలో బీఆర్ఎస్ మంథని నియోజకవర్గ ఇన్‌చార్జి, పెద్దపల్లి జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్, ఆయన సతీమణి మంథని మున్సిపల్ చైర్ పర్సన్ పుట్ట శైలజ శుక్రవారం ప్రత్యేక పూజలు చేశారు. బీఆర్ఎస్ బీఫాం, ఎన్నికల మ్యానిఫెస్టో, గులాబీ కండువాలకు స్వామి వారి వద్ద వేద పండితులు పలు ప్రత్యేక పూజలు చేశారు. వేద పండితులు, ఆలయ కమిటీ సభ్యులు పుట్ట దంపతులను సన్మానించారు. ఈ సందర్భంగా పుట్ట మధూకర్ మాట్లాడుతూ పవిత్రమైన బీ ఫామ్, ఎన్నికల మ్యానిఫెస్టో, గులాబీ కండువాలకు ఎంతో మహిమ గల శ్రీ కన్నాల వేంకటేశ్వర స్వామి వద్ద పూజలు చేయించడం సంతోషంగా ఉందన్నారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో వేంకటేశ్వర స్వామి కృపతో, నియోజకవర్గ ప్రజల ఆశీర్వాదంతో భారీ మెజార్టీతో విజయం సాధిస్తానన్నారు. అనంతరం పుట్ట దంపతులు నాయకులు ఘనంగా సన్మానించారు.

కన్నాల నుంచి ప్రచారానికి శ్రీకారం

కన్నాల గ్రామం నుంచి పుట్ట మధూకర్ ఎన్నికల ప్రచారానికి శ్రీకారం చుట్టారు. గ్రామంలోని ఇంటింటికి వెళ్లి కారు గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని అభ్యర్థించారు. పుట్ట మధూకర్ అందరినీ ఆత్మీయంగా పలకరిస్తూ తన ప్రచారాన్ని నిర్వహించారు. ప్రజల అభ్యర్థనలను విం టూ తాను ఎమ్మెల్యేగా ఎన్నికైన తరువాత వాటిని కచ్చితంగా పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. గ్రామంలోకి వచ్చిన పుట్ట మధూకర్‌కు సైతం ప్రజలు బ్రహ్మరథం పట్టారు. మహిళలు మంగళహారతులిస్తూ పూలతో ఆశీర్వదిస్తూ స్వాగతం పలికారు. మున్సిపల్ చైర్ పర్సన్ పుట్ట శైలజ గ్రామంలోని మహిళలకు బొట్టు పెడుతూ పుట్ట మధూకర్‌కు ఓటు వేసి గెలిపించాలని కోరారు. జడ్పీటీసీ తగరం సుమలత, పీఏసీఎస్ చైర్మన్ కొత్త శ్రీనివాస్, ఏఎంసీ ఎక్కటి ఆనంతరెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ఎగోలపు శంకర్‌గౌడ్, ఎంపీటీసీ మిర్యాల ప్రసాద్ రావు, ప్రజాప్రతినిధులు, నాయకులు తగరం శంకర్‌లాల్, ఆకుల కిరణ్, గొబ్బూరి వంశీ, కన్నూరి శ్రీశైలం, సెగ్గెం రాజేష్, నీరేటి కుమార్, ఐయిలి సత్యనారాయణ, భూమయ్య, గట్టయ్య, సదానందం, దయాకర్‌రెడ్డి, మల్లేశం పాల్గొన్నారు.

ప్రచారానికి వచ్చిన పుట్ట మధుకు మంగళ హారతులతో స్వాగతం పలుకుతున్న మహిళలు

చండీహోమంలో ఆర్జీ-3 జీఎం దంపతులు

రామగిరి, అక్టోబర్ 20: సింగరేణి ఆర్జీ-3 ఏరియా ఓసీపీ-2లో దుర్గాదేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా గని ఆవరణలో మహిషాసుర మర్దిని అమ్మవారి ఆలయంలో శుక్రవారం చండీహోమం నిర్వహించారు. ఆర్జీ-3 జీఎం సుధాకర్ రావు అలివేణి దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలను నిర్వహించారు. అనంతరం అన్నదాన ప్రసాద వితరణలో పాల్గొన్నారు. మంథని ఆర్డీవో వి.హనుమ నాయక్ కూడా అమ్మవారిని దర్శించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. కార్యక్రమంలో పీఓ రాజేందర్, ఇంజనీర్ నాగరాజు, మేనేజర్ రామారావు, డీజీఎం పద్మరాజు, ఎస్ఓ లక్ష్మీనారాయణ, పర్సనల్ అధికారి మురళితోపాటు ఇతర అధికారులు ఉన్నారు.

హోమంలో పాల్గొన్న జీఎం దంపతులు

దుర్గామాతకు పుట్ట మధూకర్ ప్రత్యేక పూజలు

మంథని, అక్టోబర్ 20: మంథని పట్టణంలోని పోచమ్మవాడలో ఏర్పాటు చేసిన దుర్గామాతను బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అమ్మవారి వద్ద ఆయన పలు ప్రత్యేక పూజలు నిర్వహించడంతో పాటు తీర్థ ప్రసాదాలను స్వీకరించారు.

మహాఅన్నదానం

దేవి శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా మంత్రపురి శ్రీమహా లక్ష్మి అమ్మవారి ఆలయ ప్రాంగణంలో భక్తుల కు లోకే కుటుంబ సభ్యులు మహా అన్నదానం నిర్వహించారు.శుక్రవారం ఆలయంలోని శ్రీ మహాలక్ష్మి అమ్మవారిని భక్తు లు అధిక సంఖ్యలో దర్శించుకుని పూజలు నిర్వహించారు. తెల్లవారు జామున నుంచి ఆలయ ప్రాంగణం భక్తులతో సందడిగా మారింది. ఆలయానికి భారీ ఎత్తున తరలి వచ్చిన భక్తులకు లోకే కుటుంబ సభ్యులు అన్న ప్రసాదాల వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ న్యాయవాది లోకే రాధాకిషన్‌రావు, లోకే సుధాకర్‌రావు, మనోహర్‌రావు, శ్రీధర్‌రావులతో పాటు వారి కుటుంబ సభ్యులు, సేవకులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE ADDI. JUNIOR CIVIL JUDGE AT MANTHANI
I.A.No.38/2023 in I.A.No.14/2023 In O.S.No.102/2015

Between
Smt. Chandupatla Vijaya Devi (Died) ...Plaintiff
a) Kanthala Suhasini, W/o. Dr. Madhusudan Reddy, Aged about 70 Yrs., Occ:House Wife. R/o. Flat No.701, Alpine Towers, Kavaliguda, Hyderabad.
b) Chandupatla Kavitha, W/o. Late. Ashok Reddy, Aged about: 70 Yrs., Occ:House Wife, R/o. Lalbagh locality Ameerpet, Hyderabad.
....Petitioners/Proposed Plaintiffs
AND
Chandupatla Raghotham Reddy and another ...Defendants

To
1. Chandupatla Raghotham Reddy, S/o. Surya Reddy, Aged about: 75 Yrs., Occ: Agl.
2. Chandupatla Ranadheer Reddy, S/o. Raghotham Reddy, Aged about: 40 Yrs., Occ: Agl., both R/o. Khammampally Vill. of Mutharam (Mnt.) Mdl., Peddapalli Dist. T.S.

WHEREAS Smt. Chandupatla Vijaya Devi (Plaintiff Died) her legal heirs/ proposed plaintiffs have filed a petition U/or.22 rule 9(2) of CPC to bring them on record in this case. The said petition is stand posted to **30-10-2023 at 10.30** am. for your appearance. Therefore, you are summoned to attend in this court on the above indicated day to defend the suit, in default of your appearance the matter will be heard and determined in your absence.

"BY ORDER OF THE COURT"
Sd/- MIRZA MAHBOOB ALI BAIG, L.L.M.
ADVOCATE
D.No.2-83/9, Near Post Office, Hanuman Nagar, Manthani, Peddapalli Dist.